కర్నూలు । నంద్యాల
వార్త
18 జనవరి , 2023 బుధవారం పేజీలు 4

# ఈనెల 20న రాష్ట్ర గవర్నర్ పాణ్యం పర్యటనకు అన్ని ఏర్పాట్లు

**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నంద్యాల జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో గవర్నర్ పర్యటన కార్యక్రమాల ఏరా ్టపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 20న పాణ్యం మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న ఏపీ గిరిజన బాలికల పాఠశాలలో గిరిజనులతో గవర్నర్ ముఖాముఖీ కార్యక్రమాన్ని పకడ ్బందిగా చేపట్టేందుకు ముమ్మర ఏరా ్టట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖాముఖీ కార్యక్రమంలో దాదాపు 1500 మంది గిరిజనులు పాల్గొననునా ్నరు. వీరిలో పురుషులకు, మహిళలకు ప్రతే ్యక కౌంటర్లు ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులను ఆదేశించారు. సభావేదికతో పాటు గ్రీన్‌రూం, సేఫ్‌రూం, గిరిజన సాంప్రదాయ స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ అధికారులను ఆదేశించారు. డిఆర్‌డిఏ ఐటిడిఏ ఇతర సంక్షేమ పథకాల లబ్దిని గిరిజన లబ్దిదారులకు పంపిణి చేసేందుకు సిద్దం చేసుకోవాలని కలెక్టరు



ఆదేశించారు. ఏ చిన్నపొరపాటు జరగకుండా పోలీస్‌శాఖ కూడ ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తు వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



2లో

## పడితరం పరిశీలనకు...

ఒకరు అవినీతి అంటారు,మరోకరు అవినీతి లేదంటారు
అసలు పడితరం లోగుట్టు మాటేంటి...?
మల్లన్న చెంత నీతి,అవినీతి దోబూచులాటేంటి...?

# పాత్రికేయులకు నిరాకరనేందుకు..?

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి17,ప్రభాతవార్త :**
పడితరం,పడితరం,పడితరం అంటూ ఎవ్వరు నోటా విన్నా ఈ మాట క్షేత్రంలో విస్తృతంగా కోడై కూస్తుంది.అసలు పడితరంలోకి పరిశీలనకు పాత్రికేయులకు నిరాకరనేందుకు...? అసలు పడితరం లోగుట్టు మాటేంటి...? ఏ లోపాయి కారి ఒప్పందాలు లేకుంటే అన్ని సక్రమంగా ఉన్నప్పుడు మీడియాను సైతం దరిచేరకుండా ఉంచడంలో అంతర్యం ఏమిటన్నది ప్రశ్నగానే మిగులుతుంది. గుత్తేదారుడు పడితరంకు సరఫర చేసే ముడిసరుకులు నాణ్యతకు తిలోదాకాలా...? సరుకుల్లో క్వాటింటి తక్కువగా రావడమా...? అసలు మతలాబ్ ఏంటి...? ఇంత గోప్యత పాటించడంలో దేవస్థానంకు వచ్చే లోగుట్టు లాభమేంటి...? పాత్రికేయులు ఎవరైన పడితరం పరిశీలన అంటేనే సంబందిత విభాగం అదికారులు ఉలిక్కిపడినంతయినట్లుగా ఒకోక్కరు ఒక్కో మాట చెప్పడంలో పలు అనుమానాలుకు తావీస్తుంది.ఇది ఏండ్ల తరబడి దేవస్థానం అవలంబిస్తున్న వైకరి.దేవస్థానం పడితరం అంతా పారదర్శకంగా ఉందని చెప్తున్నప్పుడు పరిశీలనకు నో అని చెప్పడంలో రహస్య మంత్రం ఏమిటి...?ఎందుకు ఈ దాగుడు మూతలు.మల్లన్న చెంత నీతి అని ఒకరు,అవినీతి అని మరోకరు ఈ దోబూచులాటలేంటి...? శ్రీస్వామిఅమ్మవార్ల చెంత ఎంటి ఈ నాటకీయ పరినామాలు అంటూ క్షేత్రంలో విస్తృతంగా చర్చానీయాంశంగా మారింది.పడితరం గుత్తేదారుడు సరఫరా చేసే ముడి సరుకులన్ని నిల్వచెసి ఇక్కడ నుండే క్షేత్రంలోని అయా విబాగాలకు అవసరమైన ముడి సరుకులు సరఫరా జరుగుతుంటాయి.రమారమి లక్షల్లోనో...?కోట్లలో...? ముడి సరుకులు కోనుగోలు జరుపుతుంటారని విశ్వసనీయ సమాచారం.అన్‌లైన్ పద్దతిన టెండర్లు నిర్వహించిన టెండరు మాత్రం ఒకే గుత్తేదారుడికి దక్కుతుందని ప్రచారం జరుగుతుంది.ఇది ఒక దశాబ్దాల తరబడి జరుగుతున్న దందా అని చెప్పకనే చెప్తూ సాక్ష్యత్తు శ్రీశైలం దర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దుమారం రేపాడు.ఇది కాస్త చిలికి చిలికి గాలి వానలా మారటంతో ఇంకేముంది దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న నేను భాద్యతలు తీసుకున్నప్పటి నుండి ఎక్కడ అవినీతికి తావే లేదని కొట్టి పారెశాడు.అదే విధంగా ఆధ్యక్షుని సొంత కుంపటి ఇరువురు సభ్యులు సైతం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మా ఆధ్యక్షులు చెప్పుడు మాటలు విని పడితరం అవినీతి అంటున్నాడని,

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు..!

- వైసిపి ప్రభుత్వంలో రైతే రాజు
- తాగునీటి పైప్‌లైన్ కోసం రూ.20లక్షల నిధులు మంజూరు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మంత్రి జయరాం

**దేవనకొండ,జనవరి 17,ప్రభాతవార్త :** రాష్టంలో నవరత్నాలను ప్రవేశపెట్టి ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో సర్పంచ్ అమరావతి,లక్ష్మిదేవి,నిజాల్‌రెడ్డిల ఆద్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మంత్రి గుమ్మనూరు జయరాం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వారికి చేరవేయాలని సూచించారు. అనంతరం గడప గడప కార్యక్రమంలో మంత్రి జయరాం పాల్గొని సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడప గడప కార్యక్రమంలో మంత్రి జయరాం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థ,వాలంటరీ వ్యవస్థను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన అందిస్తూ ప్రజల గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు లేక రైతులు,ప్రజానీకం కరువు కాటకాలతో అల్లాడినప్పటికీ రైతన్నలను పట్టించుకోని పాపాన పోలేదని విమర్శించారు. జగన్ మూడున్నరేళ్ల పాలనలో వర్షాలు సంవృద్దిగా పడటంతో రైతులు రాజుగా ఉన్నారని గుర్తుచేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్‌లైన్ వేసేందుకు రూ.20లక్షలతో పాటు అదనంగా నిధులను కేటాయించి సంబంధిత అధికారులకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు కింద అదనపు గదుల నిర్మాణం కోసం మంత్రి జయరాం భూమిపూజ చేశారు. మాచాపురం గ్రామానికి సంక్షేమ ఫలాల ద్వార రూ.12కోట్లు ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు),ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా, ఎంపిడిఓ గౌరిదేవి,తహశీల్దార్ సుదర్శనం,గ్రామ సర్పంచ్ అమరావతి లక్ష్మీదేవి,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,వైసిపి నాయకులు నిజాల్‌రెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మోహన్ రెడ్డి,నారాయణరెడ్డి,దివాకర్ నాయుడు,మదన్‌మోహన్ రెడ్డి,హనుమంతరెడ్డి ,ప్రభాకర్‌నాయుడు,మీనిగ కృష్ణ,రామచంద్ర,లక్ష్మణస్వామి, ఎల్‌కె శ్రీనివాసులు, చంద్రన్న,ప్రతాప్ పాల్గొన్నారు.



అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి

# పంటకు నీరు కావాలంటే 'పైసలు' చెల్లించాల్సిందే..!

## :- రైతుల నుండి డబ్బు డిమాండ్ చేస్తున్న లస్కర్లు

**పెద్దకడుబూరు,జనవరి 17,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో రైతులు తమ పొలాలకు నీరు కావాలంటే పైసలు చెల్లించాల్సిదేనని లస్కర్లు ఆంజనేయ,గులాంలు రైతులను డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కల్లుకుంట,కంబలదిన్నె, మేకడోన,చిన్నకడుబూరు గ్రామాల్లో రైతులు తాము పండించే పంటపైన మద్దతు ధర లేక చాలా ఇబ్బందులు పడుతుంటే నీటి పారుదల శాఖ నియమించిన లస్కర్లు ఆంజనేయ,గులాంలు ఎవరికి వారు గ్రామాలు పంచుకున్నారు. అయితే గ్రామంలో ఉన్న రైతులు అధిక వర్షాల వల్ల,నకిలీ విత్తనాల వల్ల పత్తి పంట దెబ్బతినడంతో ఇక చేసేది ఏమీ లేక వలసలు వెళ్లడానికి సిద్దపడ్డారు. అయితే మళ్లీ రైతులు ఏదో ఒక చిన్న ఆశతో ఈసారి భూమాత కనికరిస్తుందేమోనని మిరప పంట సాగు చేయడం జరిగింది. రైతులు పండిస్తున్న మిరప పంట మీద చీడ,పీడలు పంట నాశనం చేస్తుంటే మరోపక్క ఈ ఇద్దరు లస్కర్లు మిరప పంటకు నీరు కావాలంటే పైసలు ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఏ పంటకు ఎంత ఇస్తున్నారని గ్రామంలోని రైతులను విచారిస్తే మిరప పంట నల్ల రేగడిలో ఎకరాకు రూ.3వేలు,ఎర్రనేల పంటపొలాలకు రూ.2వేలు అలాగే వేరుశనగ పంటకు ఎకరాకు రూ.1500లు లస్కర్లు రైతుల నుంచి వసూలు చేయడం జరిగిందని రైతులు తెలియజేశారు. రైతులు పంటలు



పండించడానికి నానా కష్టాలు పడుతుంటే నీరు వదలడానికి డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ లస్కర్లకు జీతాలు ఇస్తారా..లేదా..మా మీద పడ్డారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుని మా పంట పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వ అధికారులను రైతులు కోరుతున్నారు.

## ఎండిఎం ఆపరేటర్ నిర్లక్ష్యం..

# ఇంటింటికి అందని రేషన్ బియ్యం..!



- అధిక వసూళ్లు చేస్తున్న రేషన్ డీలర్..
- అధికార పార్టీ అడ్డం పెట్టుకుని అక్రమ వసూళ్లు చేస్తున్నారని డీలర్,ఎండిఎం ఆపరేటర్లు
- ఇలాంటి వారిని తొలగించాలని ఆరోపిస్తున్న ప్రజలు

**హాలహర్వి,జనవరి 17,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి రేషన్ బియాన్ని ప్రజలకు అందించడం జరుగుతుంది. కానీ మండల పరిధిలోని బిలేహాల్ గ్రామంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమానికి ఎండిఎం ఆపరేటర్లు తూట్లు పొడుస్తున్నారు. బిలేహాల్ గ్రామంలో ఇంటింటికి అందివ్వాల్సిన రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు ఎండిఎం ఆపరేటర్ అందించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే రేషన్ బియ్యాన్ని డీలర్ ఇంటి ముందు వేసుకోవాలని లేకపోతే మీరు ఎవరికన్నా చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారని అలాగే రేషన్ బియ్యాన్ని రెండ్రోజులు మాత్రమే వేస్తాం ఆ తర్వాత మూడోరోజు లేదని చాటింపు వేసి బియ్యం లేవని వెనక్కి పంపుతున్నాడని ప్రజలు వాపోయారు. అదేవిధంగా ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా చక్కెర,బాళ్లకు డబ్బు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వం కేటాయించిన అర్ధకేజి చకె ్కరకు రూ.17లు,బాళ్లకు రూ.67లు మొత్తం రూ.84లు ఉండగా కార్డుదారుడి నుండి రూ.110లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటింటికి రేషన్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా ఆ గ్రామంలో ఒక చోట మాత్రం రేషన్ బియ్యం అందిస్తున్నారని అలాగే ప్రతి వీధిలో ప్రతి ఇంటికి రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాష్టం మొత్తం ఇంటింటికి రేషన్ బియ్యం అందుతుంటే తమ గ్రామంలో మాత్రం బియ్యం వేస్తున్న చోటుకు వెళ్లి తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ అండదండ చూసుకుని డీలర్,ఎండిఎం ఆపరేటర్ రెచ్చిపోతున్నారని కావున డీలర్,ఆపరేటర్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయమై తహశీల్దార్ మల్లికార్జునను వివరణ కోరగా రేషన్‌కార్డు లబ్దిదారుల నుండి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని వారిపై చర్యలు తీసుకోవాలంటే ఫిర్యాదు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు.

## మల్లన్న హుండి ఆదాయం

# రూ.3.57 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి17,ప్రభాతవార్త :**
శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జన స్వామి,అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండిల లెక్కింపు సోమవారంనాడు శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆద్వర్యంలో లెక్కింపును నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే దేవస్థానానికి రూ.3,57,81,068/-ల నగదు రాబడిగా లబించింది.ఈ హుండి ఆదాయాన్ని భక్తులు గత 28 రోజులలో సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 103 గ్రాముల 200 మిల్లిగ్రాముల బంగారు,07 కేజీల 520 గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా 243 యు.ఎస్.ఏ డాలర్లు,కెనడా డాలర్లు 20,యు.ఎ.ఇ.ధిరహమ్స్ 220,సింగపూర్ డాలర్లు 61,ఆస్ట్రేలియా డాలర్లు 175,యురో 150,ఇంగ్లాడు పౌండ్స్ 25,మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి.కాగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.అన్ని విబాగాల అదికారులు,సిబ్బంది,మరియు శివసేవకులు ఈ హుండి లెక్కింపులో పాల్గోన్నారు.

## రాష్టంలో అన్ని వర్గాలను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి - మాండ్ర

**నందికొట్కూరు,జనవరి 17,ప్రభాతవార్త:** బటన్ నొక్కుడు కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్టంలో అభివృద్ది 15 ఏళ్ళు




2లో

వెనక్కి వెళ్ళిందని, దాదాపు నాలుగు ఏళ్ళు కావస్తున్న ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, గతంలో నారాచంద్రబాబునాయుడు సి.యం.గా చేపట్టిన అభివృద్ధి పనులే తప్ప ఎక్కడ గంపెడు మట్టి వేయలేదని, రైతుల గురించి చెబుతున్న వైకాపా ప్రభుత్వం రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు.అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్టంలో ఎన్నడు లేని విధంగా విధ్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు

## పడితరం పరిశీలనకు

# పాత్రికేయులకు నిరాకరణేందుకు....?





**(మొదటి పేజీ తరువాయి)** అవేమి లేదు అంతా సక్రమంగానే ఉన్నాయని చెప్తూ ఆయన చేసిన వ్యాక్యలు వ్యక్తిగతం అని పేర్కోనటం దేవస్థానంలో చర్చనీయాంశంగా మారింది. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడ పట్టలేడన్న సామేతలా దర్మకర్తల మండలి వర్సెస్ దేవస్థానం ఇరు వర్గాలు ఇంటిగుట్టు విప్పి రోడ్డున వేసినట్లుగా, భక్తులను కలవరపరిచే విధంగా వ్యవహరించడం గమనార్హం. శ్రీగిరి క్షేత్రంలో ఒకరిపై మరోకరు అరోపణలు, ప్రత్యారోపణలు చెసుకుంటున్నా వారిపై ప్రభుత్వం, దేవదాయశాఖ ఉన్నాతాది కారులు ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వెచి చూడాల్సి ఉంది.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**బేతంచెర్ల, జనవరి17, ప్రభాతవార్త:** రైల్వేస్టేషన్‌లోని అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాసులు(40)అనే అనాధశవానికి మంగళవారం ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషా బృందం మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. మైదుకూరుకు చెందిన శ్రీనివాసులు గత కొంత కాలంగా బేతంచెర్లలో యాచకుడిగా జీవనం సాగిస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పోలీసుల ఆదేశాల మేరకు సర్వజన స్మశానవాటిక నందు అంత్యక్రియలు నిర్వహించినట్లు వన్నూరు బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, అక్బర్, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో సంపద సృష్టించే కేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలన



**బేతంచెర్ల, జనవరి17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం పెండేకల్ గ్రామ పంచాయతీ పరిధిలో వ్యర్థాలతో సంపద సృష్టించేందుకు నిర్మించనున్న సెంటర్‌కు స్థలాన్ని మంగళవారం తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడివో వెంగన్న, ఏపీవో శేషన్నలు పరిశీలించారు. సంబంధిత స్థలానికి సంబంధించిన అన్ని వివరాలతో నివేదికను పూర్తి చేసి ఇవ్వాలని గ్రామ సచివాలయ సిబ్బందిని తహసీల్దార్ ఆదేశించారు. వీరితోపాటు గ్రామస్తులు ఉన్నారు.

## ధర్మారం సుబ్బారెడ్డి తెలుసుకుని మాట్లాడాలి



**బేతంచెర్ల, జనవరి17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు, ఆర్థిక మంత్రి అకౌంట్‌లో జమ చేసుకుంటున్నారా అని విమర్శించే ముందు డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలని ఆయన స్థాయి మంత్రిని విమర్శించేంతకాదని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఇంటింటికి తిరుగుతున్న ధర్మారం సుబ్బారెడ్డి ఓ కార్యకర్త చెప్పిన మాటలు విని సంక్షేమ పథకాల డబ్బులన్ని కార్యకర్త అకౌంట్‌లో పడకుండా అధికారుల అకౌంట్‌లో పడ్డాయా, ఆర్థిక మంత్రి అకౌంట్ పడ్డాయా అని విమర్శించడం తగదన్నారు. బలపాలపల్లెకు చెందిన జీవన్ చౌదరి అనే టీడీపీ కార్యకర్త ఇంట్లోని ఎవరి ఖాతాకు జమ అయినవో, ఏ సంక్షేమ పథకం ద్వారా వచ్చాయో వాటన్నింటి పై బహిరంగ చర్చకు తాము సిద్ధమేనని సమాచారం తెలుసుకోకుండా అనవసరమైన విమర్శలు చేస్తే క్షేత్రస్థాయిలో ప్రజలే తిరగబడి కొడతారని వారన్నారు. ఇప్పటికైనా విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని స్థాయి తగ్గ విమర్శలు చేయాలని హితవు పలికారు. వారితోపాటు మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ మురళీకృష్ణ, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, బలపాలపల్లె సర్పంచ్ చిన్నమద్దమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రత్యే హోదా, విభజన హామీల సాధనకై సమర యాత్ర

**నంద్యాల హాస్పటల్, జనవరి 17, ప్రభాతవార్తః** ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా సమర యాత్రను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ముఖ్యనాయకుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామిల అమలు చేయడంలో రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామిలను అమలుచేస్తామని చెప్పినటువంటి కేంద్రం ఎందుకు అమలుచేయడం లేదని వారు ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామిల సాధనకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో కోట్లాడి సాధిస్తానని చెప్పినటువంటి జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పి కేంద్ర ప్రభుత్వానికి భయపడుతూ ప్రత్యేక హోదా కాదు కదా కేంద్రం నుంచి చిల్లిగవ్వ కూడ తీసుకురాలేకపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయుడు, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రఫీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల రైతుల సమస్యలను పరిష్కరిస్తాం - తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల, జనవరి17, ప్రభాతవార్త: జగనన్న గృహ లబ్దిదారుల సమస్యలను, రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దవరం గ్రామ సచివాలయం నందు గృహ లబ్దిదారులు, రైతులు, అధికారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అలాగే రైతులు భూ రీ సర్వే చేస్తున్న సిబ్బందికి సహకరిస్తూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎంపిడివో వెంగన్న, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధికి రోడ్డు ప్రమాదంలో గాయాలు

**నంద్యాల క్రైం, జనవరి 16, ప్రభాతవార్తః** నంద్యాల మండలం కానాల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధికి గాయాలు అయ్యాయి. కానాల నుంచి మోటార్‌సైకిల్‌పై నంద్యాలకు వస్తుండగా ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ స్రీడ్‌అయి కిందపడి ప్రమాదానికి గురయ్యారు. దారినపోయే చోధకులు నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అక్కడ ప్రధమచికిత్స అనంతరం మెరుగైన చికిత్స అందించేందుకు శాంతిరాం సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రికి తరలించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం...

**కర్నూలు క్రైమ్, జనవరి, 17, ప్రభాతవార్త ః-** కర్నూలు 2వపట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల తుంగభద్ర నదికి సమీపములో గల రోజా వీధి ధోబి గాట్‌లో సుమారు 45-48 సం॥ వయస్సు కలిగిన వ్యక్తి మరణించినట్లు 2వ పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఘాట్ లో శవం తెలియాడుతూండగా స్థానిక ప్రజల చూసి పోలీసు వారికి సమాచారము అందించినట్లు తెలిపారు. మరణించిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియల్సి ఉన్నది. ధోబి గాట్ గట్టు పైన రెండు జతల దుస్తులు లభించినవి. మరణించిన వ్యక్తికి కొద్దిగా గడ్డము ఉన్నది ఎత్తు సుమారు 5.4 అడుగులు నలుపు వర్ణము కలిగి ఉన్నాడు. కుడి తోడకు మరియు కుడి ప్రక్కనా ఛాతీ క్రింద పుట్టుమచ్చుటు కలవు. మరణించినవ్యక్తిని ఎడమ చేయి పైన పాత గాయము తాలూకూ గుర్తు ఉన్నది ఎడమ చేయి పైన పాత గాయము తాలూకూ గుర్తు ఉన్నది ఏదైనా సమాచారము ఎవ్వరికైనా తెలిసినచో కర్నూలు 2వ పట్టణ పోలీసు వారికి తెలియజేయగలరు సిఐ శ్రీనివాసులు తెలిపారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మద్దూరులో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పాములపాడు రూరల్, జనవరి17, ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ అన్నారు. మండల పరిధిలోని మద్దూరు, పెంచికలపల్లె గ్రామంలో మంగళవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఆర్థర్ ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి రాష్ట్రప్రభుత్వం అందచేసిన కరపత్రాలను అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ఎన్నోఒడిదుడుకులు ఎదుర్కొన్న మహిళసంక్షేమమం కోసం వైయస్ఆర్ ఆసరా, చేయూత వంటి పథకాలు, విద్యార్థులకు జగనన్న వసతి దీవేన, విద్యాదీవెన, అమ్మఒడి వంటి పథకాలు, రైతులకు రైతుభరోసా, పంటభీమా వంటి పథకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏమిచేయలేకపోయినా తమ ప్రభుత్వం కరోనా సమయంలో నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందని కొనియాడారు. పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమపథకాలు అందించాలని గ్రామవాలంటీర్లకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రత్నరాధి , ఎంపిడివో సుమిత్రమ్మ, ఎస్ఐ అశోక్, ఏపియం అనురాధ, ఎంఇవో బాలాజినాయక్, ఏవో ఫణీశ్వరరెడ్డి, ఏఇ రాఘవేంద్రప్రసాద్. గ్రామసర్పంచ్ అక్తరున్నిసా, ఆంధ్రప్రదేశ్ వడ్డెరసంఘం కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య, మండల కో-ఆప్టడ్ మెంబరు ముర్తుజావలి, వైకాపా నాయకులు చౌడయ్య, రామలింగేశ్వరెడ్డి, బంగారం, ముడియాల సుబ్బారెడ్డి, రాజన్న, ఎంపిటిసి బషీర్‌అహ్మద్, నమలిరమణారెడ్డి, గంటా రమేష్, శివలింగం, షేక్‌షావలి, చాంద్‌బాష, రేకందర్ సాయికృష్ణ, సుబ్బన్న, పరశురాముడు, మహ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెలుతున్న ఎస్ఐకి ఘనంగా సన్మానం




బదిలీ పై వెలుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న స్టేషన్ సిబ్బంది

**పత్తికొండ, జనవరి17, ప్రభాతవార్త:** పత్తికొండ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మంత్రాలయం స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం స్టేషన్ సిబ్బంది ఎస్ఐ వెంకటేశ్వర్లను సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని ఎస్ఐగా వెంకటేశ్వర్లు విధులు బాధ్యయుతంగా నిర్వహించి స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేశారని ఆయన అన్నారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మంత్రాలయంలో వీఐపీలకు ప్రోటోకాల్ కోసం బదిలీ చేశారు. అక్కడ కూడా వెంకటేశ్వర్లు మంచిగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సీఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గోపాల్, రమేష్, ఏఎస్ఐలు హేమ్ల నాయక్, శివాజీ నాయక్, కానిస్టేబుళ్లు గోపాల్ కృష్ణ, లక్ష్మినారాయణ, ఈశ్వరయ్య, భాస్కర్, హోంగార్డులు అన్వర్ బాషా, బుగ్గన్న, శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల విజయాడైరీ డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవం -నేడు ఇంక్యూబేషన్ కోల్డ్‌స్టోరేజ్ ప్రారంభం

**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లా విజయా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాకార సమితి లిమిటెడ్‌కు ముగ్గురు డైరెక్టర్ల ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పదవీ విరమణ చెందిన ముగ్గురు డైరెక్టర్ల స్థానంలో నామినేషన్‌కు మంగళవారం చివరిదినం 2గంటల లోపు ముగ్గురే నామినేషన్ దాఖలు చేయడంతో వారు మేనేజ్‌మెంట్ కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉయ్యలవాడ మండలం ఇంజేడు, మాక్స్‌సహాకార సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు కామిరెడ్డి విశ్వనాధరెడ్డి, పాణ్యం మండలం గోనవరం మాక్స్ సహకార సంఘం అధ్యక్షులు బండారు సుబ్బరాయుడు, అవుకు మండలం సుంకేసుల మాక్స్ సహకార లిమిటెడ్ అధ్యక్షులు మంచాల నాగేశ్వర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రోజు లక్ష కుటుంబాలకు స్వచ్ఛమైన విజయపాల డైరీ నుంచి 50 వేల మంది పాడి రైతులకు సంక్షేమాన్ని అందిస్తున్న విజయాడైరీ ప్యాక్టరీలో బుధవారం నూతన ఇంక్యూబేషన్, కోల్డ్‌స్టోరేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డైరీ చైర్మన్ ఎస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టరు పరమేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. ప్రారంభోత్సవానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు.

## ఉపాధి సిబ్బందితో ఏపీడీ సమావేశం



**గడివేముల, జనవరి17, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలోని స్థానిక ఉపాధి కార్యాలయంలో మంగళవారం నాడు ఏపీడీ బాలాజీనాయక్, ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఏపీఓ వెంకటరమణ ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీడీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పని కల్పించాలని స్బిందికి సూచించారు. జాబ్ కార్డుకు ఆధార్‌కార్డును తప్పనిసరిగా అనుసంధానం చేయాలని, జాబ్‌కార్డు జాబితాలో ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను, అలాగే ఊరిలో లేని వారి పేర్లను వెంటనే తీసివేయాలని, డబుల్ జాబ్‌కార్డు ఉంటే వాటిలో ఒకటి మాత్రమే ఉంచి మిగిలిన మరొకటి తీసి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించండి..



**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త :** కోసిగి మండలంలో వలసలు అధికమయ్యాయని వలసలను నివారించేందుకు ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని రైతు సంఘం తాలూకా అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేసారు.. మండలంలో ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు తాయన్న, ఉలిగయ్యలు మంగళవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఏపివోకు వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉపాధి పనులు చేపట్టి వేతనాలను సకాలంలో ఇచ్చేవారన్నారు.. దీంతో అప్పట్లో వలసలు కూడా చాలా వరకు తగ్గాయన్నారు.. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో నేతలు, అధికారులు ఉపాధి పనులు కల్పించడంలో విఫలమయ్యారని, కనీసం వలసలను వెళ్లున్న వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు.. సొంత ఊరిలో పనులు దొకక్క ఎక్కడో సూదూర ప్రాంతాలకు కుటుండాలతో వలసలు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.. అంతేకాక మండలంలో ఉపాధి పనులు చేసిన వారికి వేతనాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో గ్రామాలన్నీ వలస బాట పట్టాయన్నారు.. ప్రభుత్వం సంవత్సరానికి 250 రోజుల పాటు ఉపాధి పనులు కల్పించి సకాలంలో చేసిన పనులకు వేతనాలను అందించాలని డిమాండ్ చేసారు.. అలా జరగనిచో ఉపాధి కూలీలతో కలసి జిల్లా స్థాయిలో ఆందోళన చేస్తామన్నారు.. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎపివో జయరామ్‌కు అందించారు.. ఈ కార్యక్రమంలో మూకయ్య, సిద్దయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి - మాంద్ర

**(మొదటి పేజీ తరువాయి)** అనేక సంక్షేమ పథకాలు ఇచ్చామని, ప్రతి పండుగకు చంద్రన్న తోఫా ద్వారా నిత్యావసర వస్తువులు పేదలకు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఎవరు ముందుకు రావడంలేదని, వీరికి బయపడి అమరరాజ ప్రాజెక్టు హైదరాబాదుకు పోయిందని, మాటలు తప్ప చేతలు లేని ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ యం.పి.పి. వీరంప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ టి.డి.పి. అధికార ప్రతినిధి షకిల్‌అహ్మద్, పలుచాని మహేశ్వరెడ్డి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో దేవర ఉత్సవం

**తుగ్గలి, జనవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామంలో భక్తిశ్రద్దలతో సుంకులమ్మ దేవర ఉత్సవాలు జరిగాయి. దేవర సందర్భంగా అర్థరాత్రి నుంచి గ్రామ పెద్దల సమక్షంలో ప్రజలు అర్చకుల అమ్మవారికి ప్రత్యేక పూజలతో దేవర ఉత్సవాు ప్రారంభించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి అభేషేకాలు, మహామంగళారతి తదితర పూజలు చేశారు. సుంకులమ్మ దేవర సంబరాలను జనం ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక వైసిపి మండల కన్వినర్ జిట్టా నాగేష్ యాదవ్, రామచంద్రారెడ్డిల ఆహ్వానం మేరకు దేవర ఉత్సవానికి వైసిపి నాయకులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగరత్నమ్మలతో కలిసి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**దేవర ఉత్సవాల్లో పాల్గొన్న కెఈ శ్యాంబాబు :-** గ్రామదేవత సుంకులమ్మ దేవర మహోత్సవానికి ఆ గ్రామ టిడిపి నాయకులు చంద్రన్న, వెంకటస్వామి ఆహ్వానం మేరకు పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెఈ శ్యాంబాబుకు తెదేపా నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈయనతో పాటు సాంబశివారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరి, తెదేపా మండల నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి : రామచంద్రయ్య



**పత్తికొండ, జనవరి 17, ప్రభాతవార్త :** జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, మండల కార్యదర్శి డి రాజాసాహెబ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో మహాధర్నా వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం జరిగిందన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1లక్ష80వేలు ఏ మాత్రం సరిపోవని ఇంటి నిర్మాణం పూర్తి కావాలంటే రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆద్వర్యంలో పోరుబాట చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 17 నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ, 30న లబ్దిదారులతో కలిసి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాలు, 22న విజయవాడలో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు గురుదాస్, కారుమంచి, కారన్న, పెద్ద ఈరన్న, సురేంద్ర కుమార్, నెట్టికంటయ్య, మాదన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు రామిరెడ్డి ఆశ్రమంలో వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రామచంద్రారెడ్డి




ఆశ్రమంలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రామచంద్రారెడ్డి, వార్త రిపోర్టర్ నాగేంద్ర

**కల్లూరు, జనవరి17, ప్రభాతవార్త:** ఓం శ్రీ రామిరెడ్డి తాత నమ: కల్లూరులోని కొలువుదీరిన శ్రీ రామిరెడ్డి తాత గుడి నందు వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా ఆనందదాయకమని రామిరెడ్డి తాత సేవా సంస్థ అధ్యక్షులు దాసరి రామచంద్రారెడ్డి కొనియాడారు. గత 30 సంవత్సరాలుగా రామిరెడ్డి తాత సంస్థానంలో ఉచిత అన్నదానం కొనసాగుతుందని 30 సంవత్సరాలుగా సంవత్సరానికి సంవత్సరానికి భక్తులు పెరుగుతున్నారని తాతను కొలిచిన వారికి కొంగుబంగారంలాగా ఉండేవారని ఆహార మరియు ఏ కష్టాలు ఉన్నా తాత గుడిని ఒకసారి సందర్శిస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని అలాగే తాత సందేశం మనిషి పుట్టినప్పుడు ఎలా పుడతామో చనిపోయేటప్పుడు అలాగే పోతామన్నది తాత సందేశమన్నారు. ఇవన్నీ కేవలం మానవతా దృక్పథంతో బతకాలన్నదే తాత సందేశమని మధ్యలో వచ్చింది కేవలం కల్పితామేనని దాసరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త కల్లూరు మండల రిపోర్టర్ నాగేంద్ర, రామిరెడ్డి తాత భక్తులు పాల్గొన్నారు.

## మద్యహ్నా బోజన మెనులో మార్పులు - అనందములో విద్యార్థులు



**కోవెలకుంట్ల, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రభుత్వం పాఠశాల్లో విద్యార్థినీ విద్యార్థులుకు ఏర్పాటు చేస్తున్న మద్యహ్నా బోజన మెనులో పెను మార్పులు చేసినట్లు సమాచారము. ఇది సంక్రాంతి సెలవుల అనంతరము ఈ మెనును పాటించాలని ఉత్తుర్వులు జారీ చేసినట్లు సమాచారము అందులో సోమవారము పొంగలి, గుడ్డు, చిక్కీ ఇవ్వాలని అలాగే మంగళవారము పులిహోర, దొండకాయ పచ్చడి, చిక్కీ, బుదవారము అన్నము అలూకుర్మ, గుడ్డు, చిక్కీ, గురువారముపచ్చడి, గుడ్డు, సాంబారుబాత్, పులిహభోర ఇవ్వాలని, శుక్రవారము అన్నము అకుకూర పప్పు, కోడిగుడ్డు, చిక్కీ, శనివారము అన్నము అకుకూర, పప్పుచారుచెక్కరపొంగలి ఇవ్వాలని ఆదేశాలు అందినట్లు సమాచారము.

## నీటి సరఫరా పై సమీక్ష సమావేశం..... అడిషనల్ డిఎంఈ డా.నరేంద్రనాథ్ రెడ్డి....

**కర్నూలు క్రైమ్, జనవరి, 17, ప్రభాతవార్త ః-** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలైన ఎంసి హెచ్ సర్జరీ ఫిమేల్ మెడికల్ వార్డు ఇతర విభాగాలలో తనిఖీ చేసి సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డా.నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని కొన్ని విభాగాలలో నీటి సమస్యపై ఆరా తీశారు అనంతరం నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించి పలు విభాగాల్లో నీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఏపీఎంఐడిసి ఇంజనీర్లను ఆదేశించారు ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో నీటి సరఫరా ను మెరుగు పర్చాలని సిబ్బందిని ఆదేశించారు. పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్ డా.కిరణ్ కుమార్ డా.సునీల్ ప్రశాంత్, ఏపిఎంఐడిసి ఇంజనీర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ శాశ్వత చట్టానికి ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించాలి



**కర్నూలు విద్య, జనవరి 17, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ శాశ్వత చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతే ్యక అసెంబ్లీ నిర్వహించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ న్యూసిటి అధ్యక్షులు ఏసు రాజు అధ్యక్షతన జరిగిన ఈధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రేపల్లె పెద్దబాబు, ఓల్డ్‌సిటి కార్యదర్శి గురుస్వామి, కర్నూలు మండల కార్యదర్శి ఎన్‌జి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రోశయ్యలు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ సంఘాలను కలుపుకొని కెవిపిఎస్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా 2012లో మూడు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్లించడం విచారకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సరైన నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికై ఖర్చుచేసేలా ప్రతే ్యక అసెంబ్లీ నిర్వహించి ఎస్సీ శాశ్వత చట్టంగా రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు చక్రపాణి, కెవిపిఎస్ నగర నాయకులు బాబురావు, వెంకటేష్,గోకారి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి -జిల్లా కలెక్టరు



**నంద్యాల విద్య, జనవరి 17, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన ్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈనెల 26న గణతంత్ర దినోత ్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ, వేదిక బ్యాక్ గ్రౌండ్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ, పోలీస్ అధికారులను అదేశించారు. వేడుకల్లో అధికారులకు కేటాయించిన విధుల్లో లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓ అనురాధను అదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబిస్తు వ్యవసాయం, డిఆర్‌డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా తదితర శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అకర్శణీయంగా అందరిని అకట్టుకునేలా ఉండాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన ఉదో ్యగులకు ప్రశంసపత్రాల జారీకి జాబితా పంపాలని అధికారులను అదేశించారు. ఈసారి అలారం పెట్టుకోవాలి. ఆహ్వానపత్రికలు పంపిణికి చర్యలు తీసుకోవాలని డిఆర్వోకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలు సేకరించి సందేశ కాఫీని సిద్ధం చేయాలని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిని అదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటిబాలికలే రేపటి మహిళలు

### - అడపిల్లలను రక్షించండి - చదవించండి

### -ఈనెల 18 నుంచి 24 వరకు బాలిక సంరక్షణ కార్యక్రమాలు

**-జిల్లా మహిళ శిశుసంక్షేమ అధికారి**

**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త:** నేటి అడపిల్లలే రేపటి మహిళలని వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అలాంటి అడపిల్ల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమాన్ని కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ అధ్వర ్యంలో ఈనెల 18 నుంచి 24 వరకు జాతీయ బాలికా దినోత ్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శిశుసంక్షేమ ప్రాజెక్టు డైరెక్టరు లీలావతి మంగళవారం తెలిపారు. జిల్లాలోని ప్రతి ఐసిడిఎస్ సిడిపిఓ ప్రాజెక్టు పరిధిలో ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించి నివేదిక అందజేయాలని, ఆమె అధికారులను అదేశించారు. అడపిల్లలను రక్షించండి వారిని చదివించండి అనే నినాదంతో ఈకార్యక్రమం కొనసాగించాలన్నారు. మొదటి రోజు అంగన్‌వాడీ పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించాలన్నారు. 19వ తేదిన ప్రతిగ్రామంలో పిల్లల్లో బాలికల నిష్పత్తి గురించి గ్రామసభల్లో వివరించాలని ఇంటింటికి తిరిగి కొత్తగా పెళ్లి అయిన జంటలకు అడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయాలన్నారు. 20వ తేదిన గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలకు పోస్టర్స్‌ను అతికించడం, స్లోగన్స్ రాయించడం, చిత్రలేఖణం, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. 23న ప్రతిగ్రామంలో అడపిల్లలను కాపాడి వారిని ఉన్నత విద్యావంతులుగా చేస్తు తల్లిదండ్రులకు, మత పెద్దలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఆరోగ్యం, పోషకాహారం, న్యాయసంబంధమైన అంశాలను అవగాహన కల్పించాలి. గర్భస్త లింగనిర్ధారణ పరీక్షలను నిర్వహించకూడదని వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. 24వ తేదిన జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రామ సచివాలయాల్లో చెట్లు నాటే కార్యక్రమంతో పాటు అడపిల్లలు సమాజానికి ఉపయోగపడే విధానాల గురించి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో అయా సిడిపిఓలు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సెస్సుబకాయిలను మున్సిపల్ అధికారులు చెల్లించాలి

**-జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు**



**నంద్యాల విద్య, జనవరి 17, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని మున్సిపాలిటిలలో గ్రంధాలయ నిధులకు రావాల్సిన సెస్సు బకాయిలను మున్సిపల్ అధికారులు చెలి ్లంచేవిధంగా అయా గ్రంధాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరి సుబాష్‌చంద్రబోష్ అదేశించారు. మంగళవారం నంద్యాల గ్రంధాలయ శాఖను అకస్మికంగా తనిఖీచేశారు. అన్ని మున్సిపాలిటి పరిధిలో గ్రంధాలయాలకు సెస్సు రూపంలో లక్షల రూపాయలు బకాయిలున్నారని వీటిని చెల్లించి గ్రంధాలయాల అభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రంధాలయంలో పాఠకులు మరియు కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిత్యం పత్రికలు చదవడం ద్వారా జ్ఞానం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రంధాలయంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాఠకులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు కావాల్సిన వార్తపత్రికలను, మాస, వార, పత్రికలను అన్ని గ్రంధాలయాల్లో సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. గ్రంధాలయాలకు యువతను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి జీవితాల్లో జ్ఞానాన్ని సంపాదించుకొని మంచి ఉద్యోగాలు కూడ పొందవచ్చని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాధబాయి, శ్రీదర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు కాలరాస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదు

**-రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్**



గిరిజన మహిళతో మాట్లాడుతున్న రాష్ట్ర సభ్యులు

**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో రెండవ రోజు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ కొత్తపల్లె మండలం చెంచుగూడెం సందరి ్శంచి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ, తహాశీల్దార్ ఇతర ఉన్నతాధికారుల పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. చెంచుగూడెంలో తాగడానికి సమయానికి నీళ్లు రావడం లేదని వీధుల్లో వీధిలైట్లు వెలగడం లేదని చాల ఇబ్బందులు పడుతున్నామని, స్థంబాలకు కరెంటులేక చీకటిలో మగ్గుతున్నామని కమిషన్ ముందు చెంచులు వాపోయారు. సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు. జాతీయ ఉపాధిహామి పథకం కింద చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించాలని, ల్యాండ్ పర్చేస్ స్కీం కింద పొలాలు మంజూరు అయ్యేలా చూడాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కమిషన్ అధికారులను అదేశించారు. చెంచుగూడెంలో ఏమైనా సమస్యలుంటే వెంటనే వాటిని పరిస్కరించి నివేదికను సంబంధిత అధికారులకు పంపాలని అదేశించారు. భూహక్కు చట్టం ప్రకారం ప్రతిఒక్క గిరిజనుడికి సాగుభూమి ఇవ్వాలని ఐటిడిఎ అధికారులను అదేశించారు. ఆయన వెంట గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, రవీంద్రనాయక్, శివనాయక్‌తో పాటు ఐటిడిఎ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిడిసి రుణాలు రెండవ విడత వెంటనే విడుదల చేయాలి



**కర్నూలు న్యూసిటి, జనవరి 17, ప్రభాతవార్త:** ఎన్‌సిడిసి రుణాలు 50 శాతంతో రెండవ విడత వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను టిడిపి బిసి సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలులో షిప్స్ కో-ఆపరేటివ్ డెలప్‌మెంట్ అఫీసు నుందు జిల్లా యూనియన్ బోర్డు డైరెక్టర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. డి సుబాన్, యూనియన్ చైర్మన్ వై నాగేశ్వర్‌యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె డి రామచంద్రయ్య, డా.శ్రీనివాసరెడ్డి,బోర్డు అఫ్ డైరెక్టర్స్ మురళీ మనోహర్, రంగనాధమయ్య, సుబ్బయ్య, పుల్లయ్య, జయరాముడు, లక్ష్మన్న, గోకారి, నారాయణలు పాల్గొన్నారు. ఈసందర్బంగా నాగేశ్వరయాదవ్ మాట్లాడుతూ పశునష్టం భీమా పథకం ద్వారా అందాల్సిన డబ్బులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పశునష్ట భీమా పథకాన్ని అలాగే కొనసాగించాలని, గొ ర్రెలు మేపుకోవడానికి పచ్చిక బయలును సొసైటికి ఏర్పాటు చేయాలి. కిసాన్ క్రిడెట్ కార్డు సహాయ పథకాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. జీవాలను మందులను, డివార్మింగ్ వేయించాలని కోరారు. సెల్ ్ఫహెల్ప్ గ్రూపుల్లాగే సొసైటిని డెవలప్ చేయాలి, ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా రుణాలు మంజూరు చేయాలి. 50 శాతం సబ్సిడి ఇన్సిడిసి రుణాలలో ఇవ్వాలి.గీత, చేనేత కార్మికుల మాదిరిగానే 50 సంవత ్సరాలు నిండి జీవాలు మేపేవారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల, మేకల అభివృద్ధి యూనియన్ డైరెక్టర్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో తీర్మానించారు.

## పాడైన పాలతో...చిన్నారుల ప్రాణాలకు హాని

**-అంగన్‌వాడీ సెంటర్లలో నెలరోజులు కాకముందే చేడిపోయిన పాలు**



**బండిఆత్మకూరు, జనవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించాలని చేబుతుండగా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించడం లేదని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. బండిఆత్మకూరు మండలంలోని ఏ కోడూరు గ్రామం ఎస్సీ కాలనీలో వున్న అంగన్‌వాడీకేంద్రం-2లో మంగళవారం పాడైన పాలప్యాకెట్ పంపిణి చేశారని పాల ప్యాకెట్ తెరిచిచూడగా దుర్వాసన వస్తుందని విద్యార్థి తండ్రి చంద్రబాబు తెలిపారు. పాడైన పాల ప్యాకెట్లు పంపిణి చేయడం వల్ల పసిపిల్లలు అనేక అనారోగ్యాలకు గురయే ్య అవకాశం ఉందని ప్యాకెట్లపై 29-12-2022 తేదిని ముద్రించి ఉనా ్నయని, 90 రోజుల లోపల ఉపయోగించుకోవచ్చని ముద్రించి ఉందని అయితే ప్యాకింగ్ చేసిన నెలరోజులకే పాలుచేడిపోయి వున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇదేపరిస్థితి నెలకొందని, కోడిగుడ్లలో నాణ్యత లేదని విద్యార్థి సంఘాలు వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం పిల్లల పోషణ కోసం పౌష్టికాహారాన్ని పంపిణి చేస్తున్నామని చెప్పుకుంటుందిన కానీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యకారణంగా గతంలో ప్రభుత్వ పాఠశాలలో పురుగులు చిక్కిలు పంపిణి చేయడం జరిగిందని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇవి పునరావృతం అవుతున్నాయని విద్యార్థుల తల్లిదం డ్రులు అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రతే ్యక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు, గర్భిణి స్త్రీలకు, బాలింతలకు నాణ్యమై పౌష్టికారహారాన్ని అందించి వాటిని తనిఖీచేయాలని కోరారు.

## గిరిజనులకు అండగా ఎస్టీ కమషన్



**ఆత్మకూరు(కొత్తపల్లి),జనవరి 17,ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారించాలని, గిరిజనులకు అధికారులు వక్రీకరిస్తే సహించేది లేదని వారికి ఎస్టీ కమీషన్ అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు, మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామాన్ని ఆయన సంధర్శించారు. కరివేన రవీంద్రానాయక్, శివనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు తమ సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యం చేస్తు పూలమాలలు వేసి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వడిత్యా శంకర్‌నాయక్ గ్రామస్తులతో ముఖాముఖి చెరువులో చేపల పెంపకంపై అధికారులు అడ్డుపడుతున్నారని, ఎటువంటి లైసెన్స్ ఇవ్వకుండా వారి జీవనోపాధికి అడ్డుకట్టువేయడంతో ఎటువంటి అభివృద్ధికి గిరిజనులు నోచుకోవడంలేదని స్తానికులు తెలిపారు. పునర్విభజన కింద ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున భూమి, ఇళ్ళ స్థలాలు ఇచ్చినట్లు చూపించారని, ఆ పొలాల ఇప్పుడు అన్యాక్రాంతమయ్యాయని, లబ్దిదారులు ఎస్టీ కమీషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు ఇచ్చి అన్యాక్రాంతమైన వాటిని గుర్తించి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకొని గ్రామంలో మౌళిక వసతులు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని సభ్యులు కోరారు. హాజరు కాని అధికారులపై కమీషన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ దాసు, నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ఉశేనయ్య, ఐటిడిఏ స్పెషెల్ ఆఫీసర్ కేజినాయక్, ఎం.పి.డి.ఓ. ఐ.సి.డి.యస్, అధికారులు, ఎస్సై హుస్సైన్‌బాష, సచివాలయ సిబ్బంది, జి.పి.ఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, వెలుగోడు వైస్.ఎం.పి.పి.శంకర్‌నాయక్, జి.పి.ఎస్.రాష్ట్ర గౌరవ సలహాదారుడు శంకర్‌నాయక్, మల్లేష్‌నాయక్, సర్పంచ్ శివనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'రామ్‌కోలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి ..'



**కొలిమిగుండ్ల, జనవరి 17, ప్రభాతవార్త :** మండలంలో నూతనంగా నిర్మితమైన రామ్‌కో సిమెంట్ పరిశ్రమలో భూములు కోల్పోయిన స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కొలిమిగుండ్ల మండల జనసేన నాయకులు కుందునకోట పెద్దయ్య, సిపిఐ మండల నాయకులు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో వారు మాట్లాడుతూ రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వారు భూములు కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇతర జిల్లాలు, ప్రాంతాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం తీవ్ర అన్యాయమని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యువరాజ్, మహేశ్, జనసేన ప్రతాప్, పవన్‌కుమార్, నారాయణస్వామి, మద్దిలేటి, లోకేష్, కళ్యాణ్, శివ, సన్ని, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్‌వాడీ కార్యకర్తకు మెమో జారీ



అంగన్‌వాడీ కార్యకర్త పై వచ్చిన ఫిర్యాదుల పై విచారణ చేస్తున్న అధికారిణి

అవుకు,జనవరి17,ప్రభాతవార్త: అవుకు మండలంలోని పిక్కిళ్లపల్లి తండాలోని మినీ అంగన్‌వాడీ కార్యకర్తకు మెమోను జారీ చేయడం జరిగిందని ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ తెలియజేశారు.పిక్కిళ్లపల్లి తండాలోని మినీ అంగన్‌వాడీ కేంద్రంలోని కార్యకర్త పై వచ్చిన ఫిర్యాదుల పై మంగళవారం ఏడబ్ల్యూసీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కార్యకర్తకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.అదే విధంగా గ్రామ ప్రజలను కార్యకర్త యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు.మెమో జారీ చేసిన మూడు రోజులలో వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు ఉంటాయని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీసీ సూపర్‌వైజర్ నాగసుంకమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా పారువేట మహోత్సవం



**కొత్తపల్లి,జనవరి 17,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లిలో వేలసిన శ్రీపార్వతీదేవి సమేత శ్రీతాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం పుష్యశుద్ధ దశమి ఉదయం బిందెసేవ, అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను నందీశ్వరుని పల్లకిలో ఆశీనులుకాగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పారువేట ఉత్సవఘనంగా నిర్వఇంచారు. పారువేట గొర్రె ఉరుకుడు పందాలలో కొత్తపల్లి గ్రామానికి చెందిన బుర్రబోయిన సుధీర్‌యాదవ్ అనే యువకుడు గొర్రెను పట్టుకొని విజేతగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ యం.కార్తీక్‌రాజ్, గ్రామ పురోహితుడు యాదవేని లక్ష్మీనరసయ్య, ఆలయ అర్చకుడు మల్లికార్జున ఆచారి, శ్రీనువాసాచారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాలంటరీలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి



**దేవనకొండ,జనవరి 17,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేందుకు వాలంటరీలు సేవలందించాలని జడ్‌పిటిసి కిట్టు సూచించారు. మంగళవారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో దేవనకొండ గ్రామ వాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు చేరవేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల గౌరవ అధ్యక్షులు యూసుఫ్ భాష,నాయకులు మద్దిలేటి,మల్లీ,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు సమాచారం ఇవ్వకుండా నా బంగారు అమ్మారు




**నందికొట్కూరు,జనవరి 17,ప్రభాతవార్త:** ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ సంస్థలో నేను తాకట్టు పెట్టిన బంగారును నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సంస్థవారు అమ్మినట్లుగా(వేలం) చెబుతన్నారని నాకు న్యాయం చేయాలని షేక్ ముర్తుజా అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. వివరాలులోకి వెళితే పట్టణంలోని షేక్‌ముర్తుజా తన అవసరాల నిమిత్తం 2021 ఆగష్టు 16న కొంత బంగారాన్ని ఐఐఎఫ్‌ఎల్ సంస్థలో తాకట్టు పెట్టి రూ.30వేల120లు అప్పుగా తీసుకున్నాడు. దానికి వడ్డీతో కలిపి రూ.38,572 కాగా సంస్థవారు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బంగారాన్ని అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై సంస్థ మేనేజర్ రేష్మను వివరణ కోరగా అతను అప్పుగా తీసుకున్న మొత్తానికి తాకట్టు పెట్టిన బంగారం కన్న అప్పు అధికం కావడంతో షేక్ ముర్తుజాకు ఆర్.బి.ఐ. నిభంధనలు మరియు మా సంస్థ నిభంధనల మేరకు అతనికి పూర్తి సమాచారం ఇచ్చామని అందుకు మాదగ్గర పూర్తి అధారాలు ఉన్నాయని, అతని బంగారం వేలం వేయగా రూ.45,871 వచ్చిందని మా సంస్థ బకాయి పోను అతనికి రూ.7299లు వచ్చిందన్నారు. ఆ మొత్తాన్ని ఆయనకు ఇచ్చేందుకు సిద్దంగా ఉందని మేనేజర్ వివరణ ఇచ్చారు.

## వైసిపి పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**తుగ్గలి,జనవరి 17,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో వైసిపి పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రశ్నిస్తున్నారని మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,చెన్నంపల్లి సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పంచాయతీలో గల కొత్తపల్లి గుడిసెలు గ్రామంలో వైసిపి పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడప గడపకు తిరిగి ప్రజల సమస్యలు, ప్రభుత్వంపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాలనతో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనములో ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యావసర సరుకులతో సహా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుడు బతకడం కష్టంగా ఉందన్నారు. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పూర్తి లేవని కావున ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రం బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత




**దేవనకొండ,జనవరి 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న కరా ్ణటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భూపాలుడు మంగళవారం విలేకర్లకు తెలిపారు. కోడుమూరు గ్రామానికి చెందిన మహేంద్ర,పక్కీర్ హుసేన్ భాషలు ఇద్దరు ఏపి 21బిఎక్స్ 1949కారులో కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని తమ సిబ్బందితో కలిసి కరివేముల గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 25బాక్సుల్లో ఉన్న 2400మద్యం బాటిళ్లను స్వాధీన పరచుకున్నట్లు తెలియజేశారు. అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన కారును సీజ్ చేయడంతో పాటు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం పత్తికొండ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామన్నారు. పోలీసులు చిన్నయ్య,దస్తగిరి,వెంకట రవి,ఈశ్వర్,శ్రీరాములు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**మిడుతూరు, జనవరి17, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరుకు చెందిన రాజు అనే యువకుడు కనుబడుటలేదని భార్య మహేశ్వరి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేసింది. సోమవారం ఉదయం నుంచి తన భర్త కనిపించడంలేదని, ఎంత వెతికినా కనబడకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు.

## మిడుతూరులో గౌరు, మాండ్ర....



గౌరు వెంకటరెడ్డితో కాతా వారి ఫ్యామిలీ

**మిడుతూరు, జనవరి17, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో కాతా వారి ఫ్యామిలీ విందుకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సంక్రాంతి సంబరాల పండగ వాతావరణం నెలకొంది. ఎల్లమ్మదేవి, పూజా కార్యక్రమాల్లో భాగంగా టీడీపీ నాయకులు కాతా రాములరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల టీడీపీ పార్లమెంటు ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర లింగారెడ్డిలు తరలిరావడంతో అంతటా కోలాహలం నెలకొంది. మొదట గౌరు, మాండ్రాలను, కాతా కుటుంబీకులు ఆహ్వానం పలికారు. చాలా రోజుల తర్వాత బావ బామ్మర్దులిద్దరూ కలిసిరావడం వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో ప్రత్యేక వాతావరణం నెలకొంది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, కాతా మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగలూటి రవి, మాజీ సర్పంచ్ సర్వోత్తమరెడ్డి, వివిధ గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి ద్రోహం చేసిన మాజీ సర్పంచ్



**మద్దికెర,జనవరి 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో మంగళవారం మాల వీధికి చెందిన ప్రజలు మాజీ సర్పంచ్ నీటి ద్రోహం చేశారని పంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో ఇదే కాలనీ నుండి ఎన్నికైన మాజీ సర్పంచ్ మా కాలనీకి నీటి ద్రోహం చేశాడన్నారు. 10,11వ వార్డు ప్రజలకు మంచినీటి సరఫరా హరిజన వాడ నుండి సరఫరా అవుతుండగా మా కులానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్(కన్నప్ప) మనవారు నాకు ఎవరు ఓటు వేయలేదు కావున మాల వీధిని అభివృద్ధి చెయ్యను మంచినీరు కూడా పంపిణీ చేయమని హుకుం జారీ చేసి ఆయన హయాంలో అభివృద్ధి పరచలేదన్నారు. మాకు పంపిణీ చేయవలసిన నీరుని బోగప్పా బావి కాలనీ వాసులకు పంపిణీ చేస్తున్నారన్నారు. మొదట్లో సరఫరా చేసిన విధంగా నీరు వదలాలని సచివాలయ పంచాయతీ సెక్రటరీ రాధా,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులకు వినతిపత్రం అందచేయడం జరిగిందని కాలనీవాసులు కవిదాసు, నేతాజీ,రమణమ్మ,తిమ్మప్ప, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు



**హొళగుంద,జనవరి 17,ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తామని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగరాజు అన్నారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక సీజనల్ హాస్టల్ విద్యార్థులకు అంబేద్కర్,సావిత్రిబాయి పూలే,మధర్‌థెరిస్సాల జీవిత చరిత్ర చేసిన సేవలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండ ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు, పెన్నులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఏది కూడా కష్టపడనిదే మనకు రాదు.. చదువు కూడా అంతే కష్టపడి ఇష్టంతో చదవకపోతే భారంగా కనబడుతుందన్నారు. కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితే సాదించలేనిది ఏదీ లేదన్నారు. విద్యార్థి దశ నుండే ఒక ప్రణాళికతో ముందుకెళ్లి మీ భవిష్యత్తును సార్థకం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాల నాయకులు రామాంజనేయులు,లింగమయ్య,ఉపాధ్యాయులు సోహెబ్,దుర్గయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలుకు పూర్ణహుతి





**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి17,ప్రభాతవార్త :** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నికదీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ఈ పూజల్లో శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎన్.లవన్న,అర్చకస్వాములు,వేదవండింతులు పాల్గొన్నారు.తరువాత శ్రీస్వామివారి యాగశాలలో శ్రీచండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం పూర్ణాహుతి,కలశోద్వాసన, త్రిశూలస్నానం,మహదాశీర్వచనం జరిపించబడ్డాయి.పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు,పలు సుగంధద్రవ్యాలు,నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమ గుండంలోకి ఆహుతిగా సమరిృంచి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది.అనంతరం వసంతోత్సవం జరిపించబడింది.వసంతోత్సవం తరువాత చండీశ్వం ాస్వామికి సరస్వి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృధస్నానం నిర్వహించబడింది.

**సదస్యం నాగవల్లి:-**

సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగానే సాయంకాలం స్వామిఅమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి,నిర్వహించబడింది.నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన్న కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్లపూసలను సమర్పించబడ్డాయి.

**ధ్వజావరోహణ:-**

బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడింది.ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ధ్వజస్తంభంపై అవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడింది.

# నంద్యాలలో టిడిపి గెలుపు తథ్యం

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బేటి



చంద్రబాబుతో భూమా బేటి

**నంద్యాల విద్య, జనవరి 17, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో జిల్లాలో టిడిపి పార్టీ గెలుపునకు కలిసి కట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని అందుకు అందరిని చైతన్యవంతులను చేసి కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని 7 నియోజకవర్గాల్లో టిడిపి పార్టీ గెలుపుకు కృషిచేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డికి సూచించారు. మంగళవారం ఉండవల్లిలో ఆయన నివాసంలో ముఖాముఖీఅ సమావేశం నిర్వహించారు. నంద్యాల రాజకీయంపై వీరు ఇరువురు ప్రత్యేకంగా చర్చించడం విశేషం. ప్రభుత్వతీరు పట్ల ప్రజల్లో వ్యతిరేకత అధికంగా ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు ప్రజల వ్యతిరేకతను అధారం చేసుకొని కార్యకర్తలకు ధైర్యం చెప్పుతూ ముందుకు సాగాలని తెలిపారు. ప్రజల్లో 90 శాతం వ్యతిరేకత గూడకట్టుకొని ఉందని వాటిని అందరిని కలుపుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలకు నిరంతరం అండగా ఉండాలంటూ ప్రభుత్వం చేపట్టే చర్యలకు బెదిరింపులకు లొంగకుండా కార్యకర్తలకు మనోధైర్యాన్నిస్తు గేలుపే ధ్యేయంగా ప్రతికార్యకర్తను ఉత్సాహపరిచి అందరి నాయకులతో చర్చించి ప్రజల్లో బలాన్ని మరింత పెంచుకొని గెలుపుతో నంద్యాల నియోజకవర్గాన్ని తీసుకురావాలని సూచించారు.

# ఏపిఈజెయు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కర్నూలు విద్య,జనవరి 17,ప్రభాతవార్త :**

ఏపిఇజెయు కర్నూలు జిల్లా నూతన కార్యవర్గ సమావేశం స్థానిక నిర్మల్‌నగర్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర కన్వీనర్ యం మలయాద్రి,కోకన్వీనర్ జి శివకుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎజెండా ప్రకారం జర్నలిస్టుల పోస్టల్ ఇన్సూరెన్స్‌ను గురించి,జర్నలిస్టుల అక్రిడేషన్లు,వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర కార్యదర్శి మలయాద్రి హాజరైన జర్నలిస్టులకు వివరించారు. కోకన్వీనర్ శివకుమార్ జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజురాయితీ విషయం జర్నలిస్ట్ యూనియన్‌ను ఎలా అభివృద్ధి చేసుకోవాలనే విషయంపై ప్రసంగించారు. అనంతరం వీరి ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. జిల్లా అధ్యక్షులుగా టి వినాయక రావు,ఉపాధ్యక్షులుగా జివి కృష్ణారెడ్డి,బి సురేష్‌బాబు,జనరల్ సెక్రటరీగా కె ఆనంద్‌బాబు,జాయింట్ సెక్రటరీలుగా యం భూపాల్,పిజి కృష్ణ,పబ్లిసిటీ సెక్రటరీలుగా ఎ ఐజాక్,కె శివరామయ్య, కోశాధికారిగా పి సుబ్రమణ్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ రామకృష్ణ,డిజిఎం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధశతాబ్దపు కాలానికి అపూర్వ కలయిక



మాట్లాడుతున్న నిర్వాహకులు ఆలంకొండ నభి తదితర పూర్వవిద్యార్థుల సంఘం నేతలు

**డోన్, జనవరి 17, ప్రభాతవార్త :** దాదాపు అరశతాబ్దం క్రితం విద్యార్థి జీవితాన్ని అనుభవించి ప్రస్తుతం వివిద స్థాయిల్లో ఇక విశ్రాంతిదశకు చేరుకుంటున్న క్రమంలో అందరినీ ఒకే వేదికపై కలిపే 'అపూర్వ కలయిక' ఘట్టానికి డోన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివిని 6 బ్యాచ్‌ల విద్యార్థులు శ్రీకారం చుట్టారు. డోన్‌లో డిగ్రీ కాలేజీ 1978వ సంవత్సరంలో ప్రారంభమైంది. ఉమ్మడి కర్నూలుజిల్లాలోనే ఎంతో ప్రాముఖ్యత పొందిన డోన్ డిగ్రీకాలేజీలో చదివిన పూర్వవిద్యార్థులు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఎంతో ప్రావీణ్యతను పొందడంతో ఈ కాలేజీకి ఇప్పటికీ ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపు వుంది. కాలేజీ ప్రారంభమైన మొదటిబ్యాచ్ 1978-79నుంచి 1984-85 బ్యాచ్‌వరకు దాదాపు 6బ్యాచ్‌లకు చెందిన డిగ్రీ కాలేజీ అప్పటి విద్యార్థులందరిని ఒకచోట కలిపే అపూర్వ కలయిక కార్యక్రమానికి ఈనెల 22వతేదీ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వేదిక కానుంది. ఈమేరకు ఎంతో ప్రాదాన్యత కల్గిన ఆరోజు జరిగే పూర్వవిద్యార్థుల కలయికకు సంబందించి గత ఏడాదినుంచి విశేషమైన కృషిచేస్తున్న అపూర్వ కలయిక నిర్వాహకుల్లో ప్రధానవ్యక్తి ఆలంకొండ నభిసాహెబ్ ఆద్వర్యంలో పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు ఫైనాన్స్ ఆంజనేయులు, వాస్తుశాస్త్ర ప్రముఖులు వరిగడ్డి వెంకటేశ్వర్లు, ప్రముఖ వ్యాపారవేత్త కొండా సురేష్, అడ్వకేట్ ఆలా మోహన్‌రెడ్డి తదితరులు పట్టణంలో మంగళవారం ప్రెస్‌మీట్‌ను ఏర్పాటుచేసి వివరాలను వెల్లడించారు. ఎన్నో ఏళ్ళ తరవాత ఎక్కడెక్కడో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులను ఒక్కటి చేస్తున్నామని ఇంకా సమాచారం ఎవరికైనా అందకపోతే వారుకూడా ఆ సమావేశానికి హాజరుకావాలని 6ఏళ్ళకు సంబందించిన వివిద బ్యాచ్‌లవారు కలయికకు రావాలని కుటుంబసమేతంగా హాజరుకావాలని వారు అభ్యర్థించారు. ఆరోజు జరిగే సమావేశానికి ఒక ప్రాముఖ్యత ఉందని అందుకే అందరినీ కలుపుతున్నట్లు వారు చెప్పారు.

**హాజరుకానున్న వివిద స్థాయి అధికారులు:** అనంతపురం జిల్లాలో పోలీస్ సిఐగా పనిచేస్తున్న గౌస్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో కమీషనర్‌గా విదులు నిర్వహించే విజయభాస్కర్, ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్ డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంట్ ప్రసన్న, అనంతరం జిల్లా డిఎస్‌ఓ నాగమల్లిక, నంద్యాల జిల్లా డిఆర్‌ఓ పుల్లయ్య తదితర ఉన్నతస్థాయి అధికారులతోపాటు వివిద రంగాల్లో స్థిరపడ్డ ప్రముఖులు సైతం డోన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులేనని వారు తెలిపారు. వీరందరినికూడా ఒకే వేదికపైకి తీసుకవస్తున్నట్లు వారు చెప్పారు. పూర్వ విద్యార్థుల కృషితోనే ఇదివరకు కాలేజీకి ల్యాబ్, విద్యుత్ సౌకర్యం, న్యాక్ గ్రేడ్, బస్‌స్టాప్ వచ్చిందని వారు తెలిపారు. పూర్వవిద్యార్థుల్లోనే ప్రజాప్రతినిదులుకూడా ఉండటంతో ఛైర్మన్ రాజేష్, మార్కెట్ ఛైర్మన్ రాజామూర్తి తదితరుల కృషితో బస్‌స్టాప్‌కూడా వచ్చిందని వారు తెలిపారు. మరిన్ని శాశ్విత సేకకార్యక్రమాలకు జనవరి 22 ఆదివారం జరిగే అరశతాబ్దపు పూర్వవిద్యార్థుల అపూర్వకలయిక ఒక వేదిక అవుతుందని ఆలంకొండ నభి, ఫైనాన్స్ అంజి, కొండా సురేష్, ఆలా మోహన్‌రెడ్డి, వరిగడ్డి వెంకటేశ్వర్లు తదితరులు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,వార్త రిపోర్టర్ నాగేంద్ర

**కల్లూరు,జనవరి17,ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గంలోని కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే కార్యాలయంలో వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ నాగేంద్ర,వైఎస్సార్‌సీపీ నాయకులు మధుబాబు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని మరియు వార్త దినపత్రిక ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందని ఏ పార్టీకి అనుకూలంగాను,ఏ పార్టీకి వ్యతిరేకంగాను లేకుండా ఉన్నది ఉన్నట్లుగా నిజాలు వెలికితీస్తూ రాస్తుందని ఆయన తెలిపారు.అలాగే సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి కార్యాలయంలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మద్దిలేటి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి గ్రామంలో సీసీ రోడ్లు,కాలువలు,కుళాయిలు మరియు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారని అలాగే సల్కాపురం గ్రామ అభివృద్ధి ఎమ్మెల్యే సహకారంతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా తాను గుండెల మీద చేయివేసి చెబుతున్నానని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సర్పంచ్ మద్దిలేటి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ నాగేంద్ర,ఏపీడబ్ల్యుజేఎఫ్ కల్లూరు ప్రెసిడెంట్ మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు మధుబాబు,సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి,వార్త రిపోర్టర్ నాగేంద్ర

# గెలుపు ఓటమిలను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి



**ఆత్మకూరు(కొత్తపల్లి),జనవరి 17,ప్రభాతవార్త:** క్రీడా పోటీలలో క్రీడాకారులు గెలుపు ఓటమిలను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో గత ఎనిమిది రోజులుగా నిర్వహించిన బుడ్డా వెంగళరెడ్డి మెమోరియల్ ట్రోఫీ నియోజకవర్గం స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిసాయి. ఈ పోటీల్లో 24 టీమలు పాల్గొనగా ఆత్మకూరు పట్టణనికి చెందిన మహమ్మద్ లేవెన్ టీం గెలుపొందగా, ఆత్మకూరు చెందిన లిటిల్ లెజెండ్స్ టీం గెలుపొందాఇ. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు, ట్రోపి రెండవ బహుమతిగా రూ.25వేలు మరియు రటోఫి అందజేశారు.మ్యాన్ ఆఫ్ ది సిరిష్ లిటిల్ లెజెండ్స్ టీంకు చెందిన జాహిద్‌కు ట్రోఫి అందజేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కర్నూలు, జనవరి 17, ప్రభాతవార్త :** జిల్లా నూతన కమిటీ సభ్యులు ఈ రోజు కలెక్టర్ గారిని కలిసి కలెక్టర్ సార్ గారిని సన్మానిచడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (361/2020) నూతన కర్నూలు జిల్లా క్యాలెండర్ ను కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వర రావు సార్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల రా జేష్ గారు , కర్నూలు జిల్లా అధ్యక్షులు శేఖర్ ప్రధానకార్యదర్శి వీరేశ్ , ఉపాధ్యక్షులు శశికళ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహనాచారి గారు, జాయింట్ సెక్రటరీ లు వెంక టేశ్వర్లు , సుధీర్ గారు ఇతర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఏపి ఉపముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి17,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను సోమవారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతిసమేతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకునా ్నరు.ఈక్రమంలో వారికి ఆలయ రాజగోపురం వద్ద అలయ కార్యనిర ్వహణాదికారి ఎస్.లవన్న,ఆదికారులు,అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు.తదుపరి ఆదికారులు శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు.తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి,లడ్డూప్రసాదాలను అందజేస్తు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని భహుకరించారు.



# సూగూరులో పత్తి చోరీ

## - ఆదుకోవాలంటున్న మహిళా రైతు

**సూగూరు(మంత్రాలయం),జనవరి 17,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో ఓ మహిళా రైతుకు చెందిన పత్తి చోరీకి గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన తలారి నరసమ్మ అనే మహిళా రైతు తనకున్న పొలంలో పత్తిపంట సాగుచేసింది.పొలంలోని పత్తిని సంచులలో వేసి తన ఇంటి బయట ఉంచుకుంది.సుమారు 15 సంచులలో పత్తిని వేసి ఇంటిలో ఉంచుకున్నారు.అయితే రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పది సంచుల పత్తిని ఎత్తుకెళ్ళారు.ఉదయం గమనించేలోపు పత్తి సంచులు లేకపోయే సరికి మహిళా రైతు ఆవేదనకు గురయ్యింది.పత్తి చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకొని తమను ఆదుకోవాలని మహిళా రైతు కోరుతున్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత



**ఆదోని రూరల్,జనవరి 17,ప్రభాతవార్త :** పట్టణంలోని టుటౌన్ నుండి ఆస్పరికి వెళ్లే దారిలో ఎస్‌విఎల్‌ఐ జిన్నింగ్ మిల్ ఎదురుగా ఉన్న పొట్టేలు ఫారం నందు అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం బస్తాలను డిప్యూటీ తహశీల్దార్ జి లక్ష్మీ,విజిలెన్స్ ఎస్ఐ హనుమంతు,సిబ్బంది పట్టుకున్నారు. సదరు 45.70క్వింటాళ్ల బియ్యం (106 సంచులు) సీజ్ చేసి దీనికి కారణమైన ఆదోని టుటౌన్‌కు చెందిన రాజశేఖర్, వినోద్,వీరేష్ అను వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది.

# 'ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలి'



**కొలిమిగుండ్ల, జనవరి 17, ప్రభాతవార్త :** కర్నూల్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారటీ(కుడా) ఆధ్వర్యంలో ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన ప్రసారంభించి, పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ కృష్ణారెడ్డి, తహశీల్దార్ థోనీఆల్‌ఫ్రేడ్, ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో హౌసింగ్ ఏఇ మద్దిలేటి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో 'నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు' లనే అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు తప్పక ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులు సమావేశంలో పెర్కొన్నారు. ఫేస్-1,2ల కింద మంజూరైన ఇల్లు, ప్రస్థుత పరిస్థితిలపై అధికారులు చర్చించారు. వివిధ శాఖల అధికారులు, కింది స్థాయి సిబ్బంది లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించడానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడిపై కట్టెలతో దాడి

**డోన్, జనవరి 17, ప్రభాతవార్త :** పట్టణంలోని తారకరామానగర్‌కు చెందిన వెంకటేష్ అనే యువకుడిపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం సాయంత్రం దాడిచేసారు. కళ్ళలోకి కారంకొట్టి కర్రలు, రాడ్లతో దాడిచేయడంతో వెంకటేశ్‌కు తలకు బలమైన గాయాలయ్యాయి. గాయపడ్డ వెంకటేష్‌ను చికిత్సనిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు ప్రాణాలకేమీ అపాయం కాదని తెలిపారు. కాగా ఇటీవలి కాలంలో యువకుల దాడులు, ప్రతిదారులు ఎక్కువయ్యాయి. దీనికి కారణం పోలీసుల మూవ్‌మెంట్ లేకపోవడమేనని ప్రజలనుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# గిరిజనాభివృద్ధికి తోడ్పడండి

## -గిరిజనులు అభివృద్ధికి నోచుకోకపోవడానికి అధికారులే కారణం

## -ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



గిరిజనులకు అధార్‌కార్డులు పంపిణి చేస్తున్న అధికారులు

**బండిఆత్మకూరు, జనవరి 17, ప్రభాతవార్త:** గిరిజనాభివృద్ధికి తోడ్పడాలని ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అధికారులకు అదేశించారు. ఎస్టీకమిషన్ సభ్యులు పర్యటనలో భాగంగా మండలంలోని నెమళ్ళకుంట, చెంచుకాలనీలను అధికారులతో కలిసి సందర్శించారు. శిథిలావస్థలో వున్న పాఠశాలను పరిశీలించి, పాఠశాలను పున:ప్రారంభించాలని ఉపాధ్యాయులను నియమించాలని సంబంధిత అధికారులకు అదేశించారు. ఆర్‌డిటి ద్వారా గిరిజనులకు నిర్మాణంలో ఉన్న ఇళ్ళను పరిశీలించి త్వరగా నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ఐటిడిఏ, హౌసింగ్‌శాఖ అధికారులను అదేశించారు. అమాయక గిరిజనుల పట్ల అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఐటిడిఏ అధికారులు ఈ కాలనీలకు వచ్చి వారి జీవన విధానాలపై వారి స్థితిగతులను తెలుసుకొని మార్పుతీసుకురావాలని ఐటిడిఏ అధికారులకు సూచించారు. ఈసందర ్భంగా ఎస్ ్టకమిషన్ సభ్యులు మాట్లాడుతూ 70 సంవత ్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఉన్నప్పటికి అభివృద్ధికి అమడదూరంలో మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచుల స్థితిగతులను చుస్తుంటే చాలబాదేస్తుందని ఎన్ని ప్రభుతా ్వలు మారినా గిరిజనుల తలరాతలు ఇంకా అమడదూరంగానే ఉన్నాయని వాపోయారు. ఈప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజనుల పట్ల వారి సంక్షేమ అభివృద్ధికి ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని ప్రతి గిరిజనుడు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాగరికతకు దూరంగా ఉంటూ అభివృద్ధికి నోచుకోకపోవడం అధికారులే అన్నారు. అనంతరం ఎస్ ్టకమిషన్ సభ్యుల చేతులమీదుగా కొత్తగా మంజూరైన అధార్‌కార్డులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, గౌరవ అధ్యక్షులు కృష్ణనాయక్, రాష్ట్ర సహాయకార్యదర్శి రవినాయక్, తహశీల్దార్ ఉమారాణి,ఎంపిడిఓ వాసుదేవగుప్తా, ఐటిడిఏ అధికారులు, వెలుగోడు వైస్ ఎంపిపి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విధులను సక్రమంగా నిర్వహించాలి



**ఆదోని రూరల్,జనవరి 17,ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఓ గీతావాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాంబగల్,చిన్న పెండేకల్ గ్రామాల్లో ఎంబిఎస్ఎస్, సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ అధికారులు,వాలంటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.